# రూ. 2000 డినామినేషన్ బ్యాంక్ నోట్‌లు – చెలామణి నుంచి ఉపసంహరణ – సమీక్ష

చెలామణి నుంచి రూ. 2000 బ్యాంక్ నోట్స్‌ని ఉపసంహరిస్తున్నట్లుగా మే 19, 2023 తేదీన పత్రిక ప్రకటన 2023–2024/257 ద్వారా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రకటించింది. కాలానుగుణంగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసేందుకు మరియు ప్రజలకు తగినంత సమయం ఇచ్చేందుకు, సెప్టెంబరు 30, 2023 వరకు 2000 బ్యాంక్‌నోట్‌లను డిపాజిట్ మరియు/లేదా ఎక్స్‌చేంజ్ చేసే సదుపాయం కల్పించవలసిందిగా బ్యాంకులకు సలహా ఇవ్వబడమైనది.జారీ చేసే శాఖలు (ఆర్‌బిఐ జారీ కార్యాలయాలు) ఉన్న ఆర్‌బిఐ యొక్క 19 ప్రాంతీయ కార్యాలయాల్లో కూడా ఎక్స్‌చేంజ్ సదుపాయం అందుబాటులో ఉంచబడింది. నెలవారీ పత్రిక ప్రకటనల ద్వారా విత్‌డ్రా ఎక్సర్‌సైజ్ స్టేటస్ గురించి ప్రజలకు ఆర్‌బిఐ తెలియజేస్తూ ఉంటుంది.

2. బ్యాంకుల నుంచి అందిన డేటా ప్రకారం, మే 19, 2023 నాటికి చెలామణిలో ఉన్న మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన 2000 బ్యాంక్‌నోట్స్‌లో, 3.42 లక్షల కోట్లు తిరిగొచ్చాయి.సెప్టెంబరు 29, 2023 నాడు వ్యాపారం ముగిసే సమయానికి కేవలం రూ. 0.14 లక్షల కోట్లు మాత్రమే చెలామణిలో ఉన్నాయి. ఈ విధంగా మే 19, 2023 నాటికి చెలామణిలో 2000 బ్యాంక్‌నోట్స్‌లో 96% తిరిగొచ్చాయి.

3. ఉపసంహరణ ప్రక్రియకు తెలియజేసిన వ్యవధి ముగింపుకు వచ్చింది కావున, సమీక్షపై ఆధారపడి, రూ. 2000 బ్యాంక్‌నోట్స్ డిపాజిట్/ఎక్స్‌చేంజ్‌కి ప్రస్తుత ఏర్పాటును అక్టోబరు 07, 2023 వరకు పొడిగించాలని నిర్ణయించడమైనది. అక్టోబరు 08, 2023 నుంచి, రూ. 2000 బ్యాంక్‌నోట్స్ డిపాజిట్/ఎక్స్‌చేంజ్‌కి ప్రక్రియ ఈ క్రింది విధంగా ఉంటుంది:

ఎ) బ్యాంక్ బ్రాంచిల్లో డిపాజిట్/ఎక్స్‌చేంజ్ ఆపేయబడుతుంది.

బి) వ్యక్తులు/సంస్థలు ఏక సమయంలో రూ. 20,000/– పరిమితి మేరకు 19 ఆర్‌బిఐ ఇష్యూ కార్యాలయాల్లో రూ. 2000 బ్యాంక్‌నోట్స్‌ని ఎక్స్‌చేంజ్ చేసుకుంటూనే ఉండొచ్చు.

సి) ఎంత మొత్తానికైనా భారతదేశంలోని తమ బ్యాంకు అకౌంట్‌ల్లో క్రెడిట్ చేయబడేందుకు 19 ఆర్‌బిఐ జారీ కార్యాలయాల్లో రూ. 2000 బ్యాంక్‌నోట్స్‌ని వ్యక్తులు/సంస్థలు టెండర్ చేయవచ్చు.

డి) దేశంలోని వ్యక్తులు/సంస్థలు భారతదేశంలోని తమ బ్యాంక్ అకౌంట్‌లకు క్రెడిట్ చేసేందుకు రూ. 2000 బ్యాంక్‌నోట్స్‌ని ఇండియా పోస్ట్ ద్వారా, 19 ఆర్‌బిఐ జారీ కార్యాలయాల్లో ఏదైనా ఒకదానికి పంపవచ్చు.

ఇ) ఇలాంటి ఎక్స్‌చేంజ్ లేదా క్రెడిట్ సంబంధిత ఆర్‌బిఐ/ప్రభుత్వ రెగ్యులేషన్‌లకు, చెల్లుబాటయ్యే గుర్తింపు డాక్యుమెంట్లను సమర్పించడం ద్వారా మరియు ఆర్‌బిఐ ఉపయుక్తమని భావించిన విధంగా తగిన శ్రద్ధ తీసుకోవడానికి లోబడి ఉంటుంది.

ఎఫ్) కోర్టులు, చట్టాన్ని అమలుచేసే ఏజెన్సీలు, ప్రభుత్వ శాఖలు లేదా పరిశోధన ప్రొసీడింగ్స్ లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ప్రమేయం ఉన్న ఏదైనా ఇతర పబ్లిక్ అథారిటీ, అవసరమైనప్పుడు మరియు అవసరమైన విధంగా, ఎలాంటి పరిమితి లేకుండా 19 ఆర్‌బిఐ జారీ కార్యాలయాలు దేనిలోనైనా రూ. 2000 బ్యాంక్‌నోట్స్‌ని డిపాజిట్/ఎక్స్‌చేంజ్ చేసుకోవచ్చు.

4. రూ. 2000 బ్యాంక్‌నోట్స్ లీగల్ టెండర్‌ని కలిగివుంటూనే ఉంటాయి.

5. 19 ఆర్‌బిఐ ఇష్యూ కార్యాలయాల్లో రూ. 2000 బ్యాంక్‌నోట్స్ డిపాజిట్/ఎక్స్‌చేంజ్‌కి పై సదుపాయం తదుపరి ప్రకటన వరకు లభిస్తుంది.

6. మరెంత మాత్రం జాప్యం లేకుండా రూ. 2000 బ్యాంక్‌నోట్స్ డిపాజిట్/ఎక్స్‌చేంజ్ చేసుకోవలసిందిగా ప్రజలకు సలహా ఇవ్వడమైనది.

7. ఈ విషయంలో తరచూ అడిగే ప్రశ్నలపై (ఎఫ్ఎక్యూలు) అప్‌డేటెడ్ డాక్యుమెంట్ ప్రజల సమాచారం మరియు సౌకర్యార్థం ఆర్‌బిఐ వెబ్‌సైట్‌లో ఇవ్వబడింది.